# తండ్రియైన అబ్రాహాము

మొదటి పాఠము

## అబ్రాహాము జీవితము :
## నిర్మాణము మరియు విషయములు

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్నవారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతం .......... 0
సాహిత్య నిర్మాణము .......... 2
**ఆదికాండము** .......... 3
**అబ్రాహాము** .......... 4
మూల భాగములు .......... 4
అమరిక .......... 6
ముఖ్య అంశములు .......... 8
**కీలక వాక్యభాగము** .......... 9
పరిచయం .......... 9
మొదటి భాగము .......... 10
రెండవ భాగము .......... 10
**విశదపరచబడుట** .......... 12
దేవుని కృప .......... 12
అబ్రాహాము చూపిన స్వామిభక్తి .......... 13
అబ్రాహామునకు ఆశీర్వాదములు .......... 15
అబ్రాహాము ద్వారా ఆశీర్వాదములు .......... 16
ముగింపు .......... 17



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# తండ్రియైన అబ్రాహాము

మొదటి పాఠము

అబ్రాహాము జీవితము: నిర్మాణము మరియు విషయములు

## ఉపోద్ఘాతం

భూమి మీద ఉన్న దేశముల మధ్య అనేక వ్యత్యాసములు ఉన్నాయని మనందరికీ తెలుసు. వాటన్నిటికి తమ సొంత భౌగోళము, భిన్నమైన జాతులు మరియు విశేషమైన పరంపరలు ఉంటాయి. అయితే ఇంచుమించు దేశములన్నిటిలో ఒక విషయం మాత్రం సామాన్యంగా ఉంటుంది: మన దేశముల ఆరంభములను గూర్చిన వృత్తాంతములు. మన దేశములను స్థాపించిన ప్రజల యొక్క బలిదానములను గూర్చి, వారు సాధించినవాటిని గూర్చి వినడం మనందరికీ ఇష్టం. వారి సాహసగాథలను కొనియాడుతు మనము పాటలు పాడతాము.

ఈ ఆవిర్భావ వృత్తాంతములను గూర్చి మనము సంతోషించి వాటిని గూర్చి మాటిమాటికి ఎందుకు మాట్లాడతాము? ఇంచుమించు ప్రతి మానవ సంస్కృతిలో ఇది ఎందుకు అంత ప్రాముఖ్యమైన భాగముగా ఉన్నది?

సరే, దీనికి కనీసం రెండు కారణాలు ఉన్నాయి. ఒక వైపున, మునుపటిని గూర్చిన జ్ఞాపకములను ముందు తరములవారికి అందించుటకు మన దేశముల మూలములను గూర్చి మనము మాట్లాడతాము. మన పిల్లలు తమ మూలములను, తమ ఆరంభములను గుర్తుంచుకోవాలని మనము కోరతాము. కాని మరొక వైపున, భవిష్యత్తు కొరకు ఒక దిశను కనుగొనుటకు మన దేశములను మునుపు నడిపించిన మార్గదర్శకములను మనము జ్ఞాపకము చేసుకోవాలనుకుంటాము.

ఇంచుమించు ఇలాంటిదే పాత నిబంధనలోని దేవుని ప్రజల మధ్య కూడా జరిగింది. పురాతన ఇశ్రాయేలీయులు తమ ఆరంభములను గూర్చిన వృత్తాంతములను ఎంతో ఇష్టపడ్డారు మరియు ఈ రెండు కారణముల కొరకే వాటిని ఒక తరము నుండి మరొక తరమునకు అందించారు. మునుపటి కాలములో సాధించిన గొప్ప విజయములను మరచిపోకుండా ఉండునట్లు గతంలో జరిగిన సన్నివేశములను జ్ఞాపకము చేసుకొనుటకు వారు తమ పితరుల దినములను గూర్చి చెప్పారు. అంతేగాక వారు భవిష్యత్తులో వెళ్లవలసిన దిశను గూర్చి గుర్తుచేసుకొనుటకు కూడా వారు ఈ వృత్తాంతములను ఒక తరము నుండి మరొక తరమునకు అందించారు.

***తండ్రియైన అబ్రాహాము*** అని పేరు పెట్టబడిన మన పాఠ్య క్రమములో ఇది మొదటి పాఠము. ఈ పాఠ్యక్రమములో తమ గొప్ప పితరుడైన అబ్రాహామును గూర్చి పురాతన ఇశ్రాయేలీయులు చెప్పిన వృత్తాంతములను మనము చూద్దాము. తన కాలములో నివసించిన ఇశ్రాయేలీయులకు తమ పూర్వకాలమును గూర్చి జ్ఞాపకము చేసుకొనునట్లు, మరియు దేవుడు తమ కొరకు దాచియుంచిన భవిష్యత్తును వారు స్పష్టముగా అర్థము చేసుకొనునట్లు మోషే ఈ వృత్తాంతములను వ్రాశాడని మనము చూస్తాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ పాఠ్యక్రమములోని మూడు పాఠములలో ఇది మొదటి పాఠము, మరియు దీనికి "అబ్రాహాము జీవితము: నిర్మాణము మరియు విషయములు" అను శీర్షికనిచ్చాము. అబ్రాహామును గూర్చి మాట్లాడు ఆదికాండములోని అధ్యాయముల యొక్క నిర్మాణము మరియు విషయముల మీద దృష్టి పెడుతూ ఈ పాఠములో అబ్రాహాము జీవితము యొక్క అవలోకనమును మనము ఆరంభిద్దాము. అబ్రాహాము జీవితమును గూర్చి అతడు వ్రాసిన కథనమును మోషే ఏ విధంగా నిర్మించాడు? ఈ అధ్యాయములలోని ముఖ్య విషయములు ఏమిటి?

అబ్రాహాము జీవితము యొక్క నిర్మాణము మరియు విషయములను మనము రెండు భాగములలో చూద్దాము: మొదటిగా, ఈ సాహిత్యము యొక్క సాహిత్య నిర్మాణమును చూద్దాము. రెండవదిగా, ఈ అధ్యాయముల యొక్క ముఖ్య అంశములను చూద్దాము. అబ్రాహాము జీవితము యొక్క సాహిత్య నిర్మాణమును మొదట చూద్దాము.

## సాహిత్య నిర్మాణము

ముఖ్యముగా వృత్తాంతములు లేక కథనములు కలిగియున్న అబ్రాహాము జీవితము వంటి లేఖన భాగములను మనము పరిగణించునప్పుడు, బైబిలు రచయితలు కేవలం అనేక సంవత్సరముల క్రితం జరిగిన సత్యములను గూర్చి మాత్రమే చెప్పలేదని మనము గుర్తుంచుకోవాలి. దేవుని ప్రతినిధిగా ఉండుటకు పరిశుద్ధాత్ముడు వారిని ప్రేరేపించాడు కాబట్టి, వారు వ్రాసిన చరిత్ర పూర్తిగా నిజమైయున్నది. అంతేగాక, వారు వ్రాసిన ప్రజల యొక్క అవసరతలను గూర్చి కూడా మాట్లాడునట్లు పరిశుద్ధాత్ముడు వారిని ప్రేరేపించాడు, కాబట్టి తమ పాఠకులను దృష్టిలో పెట్టుకొని కూడా బైబిలు రచయితలు చరిత్రను గూర్చి వ్రాశారు. ఈ వృత్తాంతములను పొందుకున్న ప్రజల జీవితాలకు ఇవి ఉపయోగకరముగా ఉండు విధంగా వారు ఈ వృత్తాంతములను రూపొందించారు.

ఆదికాండములో అబ్రాహాము జీవితమును గూర్చిన నివేదికను మనము చూసినప్పుడు, అబ్రాహాము జీవితములో జరిగిన సన్నివేశములను ఈ వృత్తాంతములు పొరపాటుగా నివేదించవను నిశ్చయతను మనము కలిగియుండవచ్చు. అయితే మోషే యొక్క వాస్తవిక పాఠకులకు ఈ వృత్తాంతములు ఏ విధంగా అనువర్తించబడినవో అర్థము చేసుకొనుటకు, ఆదికాండము అబ్రాహాము జీవితమును *ఏ విధంగా* చిత్రీకరిస్తుందో కూడా మనకు తెలిసియుండాలి. ఆదికాండములో అబ్రాహాము జీవితము యొక్క సాహిత్య నిర్మాణమును విశ్లేషించుట ద్వారా ఒక విధంగా అబ్రాహాము జీవితము ఎలా చిత్రీకరించబడిందో మనము అర్థము చేసుకోవచ్చు.

అబ్రాహాము జీవితము యొక్క సాహిత్య నిర్మాణమును మనము రెండు భాగములలో చూద్దాము. మొదటిగా, ఆదికాండము గ్రంథము యొక్క సంపూర్ణ అవలోకనమును మనము చూద్దాము, మరియు ఆదికాండము గ్రంథమంతటిలో అబ్రాహాము వృత్తాంతము ఏ విధంగా అమర్చబడుతుందో చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రెండవదిగా, అబ్రాహాము జీవితము మీద దృష్టిపెట్టు వృత్తాంతముల యొక్క నిర్మాణమును మనము చూద్దాము. ఆదికాండము గ్రంథమంతటి యొక్క అవలోకనముతో ఆరంభిద్దాము.

## ఆదికాండము

శతాబ్దములు తరబడి, ఆదికాండము యొక్క నిర్మాణమును పలువురు వ్యాఖ్యానకర్తలు పలు విధాలుగా అర్థము చేసుకున్నారు. "వంశములు" లేక *"తొలెదొత్"* వాక్యభాగములు ఆదికాండము గ్రంథమంతటా పునరావృతమైన విధానము ఆధారముగా ఆదికాండమును పది భాగములుగా విభజించుట ఒక పద్ధతియైయున్నది. ఈ విశాల దృక్పథమునకు కొంత విలువ ఉన్నదని మనము అంగీకరించాలి. అయితే ఆదికాండమును మూడు పెద్ద భాగములుగా విభజించుట మరింత సహాయకరముగా ఉంటుంది అని ఇతర పాఠ్యక్రమములలో మనము సూచించాము: ఆది. 1:1-11:9లోని ప్రాచీన చరిత్ర; 11:10-37:1లోని ఆదిమ పితరుల చరిత్ర; 37:2-50:26లోని తరువాతి పితరుల చరిత్ర.

ఆది. 1:1-11:9లోని ప్రాచీన చరిత్ర లోకము యొక్క ఆరంభములను గూర్చి దేవుడు బయలుపరచిన సత్యమును తెలియజేస్తుంది. ఇది సృష్టిని గూర్చి, సృష్టి భ్రష్టమగుటను గూర్చి, ప్రపంచవ్యాప్త జలప్రళయం ద్వారా సృష్టిని పునఃరూపించుటను గూర్చి మాట్లాడుతుంది. ఇది ప్రాచీన పశ్చిమ ఆసియాలో ఉన్న ప్రాచీన చరిత్రల వైఖరిని పోలియున్నది కాబట్టి ఒక సాహిత్య భాగముగా ముడిపడియుంటుంది.

37:2-50:26లో ఉన్న తరువాతి పితరుల చరిత్ర యోసేపు వృత్తాంతమును తెలియజేస్తుంది. ఇది యోసేపు మరియు అతని సహోదరుల మధ్య సంఘర్షణతో ఆరంభమై, ఐగుప్తులో యోసేపు అధికారమును సంపాదించుటతో కొనసాగి, యోసేపు తన సహోదరులతో సమాధానపడుటతో ముగుస్తుంది. ఈ విశాలమైన ఐక్య వృత్తాంతమును అనేకమంది వ్యాఖ్యానకర్తలు యోసేపును గూర్చిన నొవెల్ల అని వర్ణించారు.

ఈ మొదటి మరియు చివరి భాగముల మధ్య ఆది. 11:10-37:1 ఉంది. ఈ అధ్యాయములలో ఆదిమ పితరుల చరిత్ర, అనగా ఇశ్రాయేలు దేశము యొక్క మొదటి పితరులను గూర్చిన వృత్తాంతముల యొక్క సంగ్రహము ఉంది. ఈ పాఠ్యక్రమములో, ఆదికాండములోని ఈ మధ్య భాగములోని ఒక భాగమును మనము చూడబోతున్నాము.

సాధారణముగా, ఆదిమ పితరుల చరిత్ర రెండు భాగములుగా విభజించబడుతుంది: 11:10-25:18లో అబ్రాహాము జీవితము మరియు 25:19-37:1లో యాకోబు జీవితము. లేఖనములో మనము తరచుగా *ముగ్గురు* ఆదిమ పితరులను గూర్చి వింటాము కాబట్టి ఈ రెండింతల విభజన ఆశ్చర్యంగా అనిపించవచ్చు: అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబు. కాబట్టి, ఈ అధ్యాయముల యొక్క సాహిత్య నిర్మాణము కూడా మూడింతలుగా ఉండాలని, అనగా మొదటిగా అబ్రాహామును గూర్చి చెప్పి, తరువాత ఇస్సాకు మరియు యాకోబులను గూర్చి చెప్పు విధముగా ఉండాలని మనము ఆశించుట సబబే. కాని వాస్తవానికి, ఆదిమ పితరుల చరిత్రలో ఏ భాగము కూడా ఇస్సాకును ప్రధానమైన పాత్రగా చూపలేదు. బదులుగా, అతడు కేవలం ఒక పరివర్తనీయ మాత్రగా మాత్రమే ఉన్నాడు. అతని జీవితము మొదటిగా అబ్రాహాము జీవితములోని భాగముగాను, తరువాత యాకోబు జీవితములోని భాగముగాను ప్రస్తావించబడింది. ఫలితంగా, ఆదిమ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పితరుల చరిత్ర కేవలం రెండు ముఖ్య భాగములుగా మాత్రమే విభాగించబడుతుంది: అబ్రాహాము జీవితము మరియు తరువాత యాకోబు జీవితము. ఈ పాఠ్యక్రమములో మనము పితరుల కాలము యొక్క మొదటి భాగమును, అనగా తండ్రియైన అబ్రాహామును గూర్చి మోషే ఇచ్చిన నివేదికను చూస్తాము. కాబట్టి ఆది. 11:10-25:18లో వర్ణించబడిన విధముగా అబ్రాహాము జీవితము యొక్క నిర్మాణమును క్షుణ్ణంగా పరిశీలన చేద్దాము.

## అబ్రాహాము

ఆదికాండము గ్రంథము యొక్క నిర్మాణములో అబ్రాహాము జీవితము ఎక్కడ అమర్చబడుతుందో మనము చూశాము కాబట్టి, తరువాత విషయమును మనము చూడవలసియున్నది: ఆది. 11:10-25:18లో అబ్రాహాము జీవితము యొక్క నిర్మాణము. అబ్రాహాము జీవితము యొక్క నిర్మాణమును అన్వేషించుటకు, ఈ అధ్యాయములను మనము రెండు స్థాయిలలో చూద్దాము: ఒక వైపున, అబ్రాహాము జీవితము యొక్క ***మూల భాగములను*** లేక ఉపాఖ్యానములను చూద్దాము, మరొక వైపు, ఈ ఉపాఖ్యానాలు ఆదికాండములోని అబ్రాహాము జీవితములోనికి ఏ విధంగా అమర్చబడినవో మనము పరీక్షిద్దాము. అబ్రాహాము జీవితము యొక్క మూల భాగములను లేక ఉపాఖ్యానములను మొదట గుర్తిద్దాము.

### మూల భాగములు

మోషే అబ్రాహాము జీవితమును గూర్చి పదిహేడు మూల భాగములు లేక ఉపాఖ్యానములలో వ్రాశాడు:

1. మొదటిగా, అబ్రాహాము యొక్క దయనొందిన వంశము (11:10-26లో), అబ్రాహాము యొక్క కుటుంబ వారసత్వమును వర్ణించు వంశావళి.
2. ఈ వాక్య భాగము తరువాత విఫలమగుచున్న అబ్రాహాము యొక్క తండ్రిని గూర్చిన వృత్తాంతము ఉంది (11:27-32), ఇది అబ్రాహాము తండ్రియైన తెరహుతో అతడు చేసిన యాత్రలను వర్ణించు రెండవ వంశావళి అయ్యున్నది.
3. అబ్రాహాము కనానుకు వలస వెళ్లుట (12:1-9లో), అబ్రాహాము యొక్క మొదటి పిలుపు మరియు వాగ్దాన దేశమునకు ప్రయాణమును గూర్చిన వృత్తాంతము.
4. ఐగుప్తు నుండి అబ్రాహాము యొక్క విమోచన (12:10-20లో), అబ్రాహాము ఐగుప్తునకు యాత్రికునిగా వెళ్లిన మరియు దేవుడు అతనిని విడిపించిన కాలము.
5. లోతుతో అబ్రాహాము యొక్క సంఘర్షణ (13:1-18లో), అబ్రాహాము మనుష్యులు మరియు లోతు మనుష్యుల మధ్య సంఘర్షణ.
6. అబ్రాహాము లోతును విడిపించుట (14:1-24లో), లోతును పట్టుకొనిన రాజుల నుండి అతనిని విడిపించుటకు అబ్రాహాము వారితో యుద్ధము చేసిన సమయము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

7. అబ్రాహాము యొక్క నిబంధనా వాగ్దానములు (15:1-21లో), అబ్రాహాముకు అనేకమంది వారసులు ఉంటారని, ఒక నిత్య స్వాస్థ్యము ఉంటుంది అని దేవుడు అతనికి వాగ్దానము చేసి నిశ్చయతనిచ్చిన వృత్తాంతము.
8. అబ్రాహాము హాగరు విషయములో విఫలమగుట (16:1-16), శారా దాసియైన హాగరుతో అబ్రాహాము ఇష్మాయేలు అను కుమారుని కనిన సమయము.
9. అబ్రాహాము యొక్క నిబంధన అర్హతలు (17:1-27లో), దేవుని ఆజ్ఞలకు నమ్మకముగా ఉండాలని అబ్రాహాముకు జ్ఞాపకము చేసిన దేవుని నిబంధనను గూర్చిన వృత్తాంతము.
10. సొదొమ గొమొఱ్ఱాలు (18:1-19:38లో), సొదొమ గొమొఱ్ఱాల నాశనము మరియు లోతు ఆ నాశనములో నుండి తప్పించుకొనుటను గూర్చిన వృత్తాంతము.
11. అబీమెలెకు కొరకు అబ్రాహాము చేసిన విజ్ఞాపన (20:1-18లో), ఫిలిష్తీయుడైన అబీమెలెకు కొరకు అబ్రాహాము ప్రార్థించిన సమయము.
12. అబ్రాహాము కుమారులైన ఇస్సాకు మరియు ఇష్మాయేలు (21:1-21లో), ఇస్సాకు జననము మరియు అబ్రాహాము కుటుంబము నుండి ఇష్మాయేలును పంపివేయుటను గూర్చిన వృత్తాంతము.
13. అబ్రాహాము అబీమెలెకుతో చేసిన ఒడంబడిక (21:22-34లో), భూమి మరియు నీటి హక్కులను గూర్చి అబ్రాహాము అబీమెలెకుతో ఒక ఒప్పందమును చేసిన సమయము.
14. అబ్రాహాము పరీక్ష (22:1-24లో), తన కుమారుడైన ఇస్సాకును బలి అర్పించమని దేవుడు అబ్రాహామునకు పిలుపునిచ్చిన సుపరిచితమైన ఉపాఖ్యానము.
15. అబ్రాహాము సమాధి కొరకు భూమి (23:1-20లో), శారా మరణము మరియు సమాధి స్థలమును కొనుటను గూర్చిన వృత్తాంతము.
16. అబ్రాహాము కుమారుడైన ఇస్సాకు కొరకు భార్య (24:1-67లో), రిబ్కా ఇస్సాకుకు భార్య అయిన సమయము.
17. చివరిగా, అబ్రాహాము మరణము మరియు వారసుడు (22:1-18లో), అబ్రాహాము మరణమును గూర్చిన ముగింపు వృత్తాంతము మరియు అతని వారసుల నివేదిక.

మనము ఇక్కడ చూస్తునట్లు, అబ్రాహాము జీవిత వృత్తాంతము అతని జీవితములో జరిగిన సన్నివేశముల యొక్క మౌలిక క్రమమును అనుసరిస్తుంది. అతడు యవ్వనుడుగా ఉండి, అతని తండ్రి ఆధీనములో ఉన్న సమయముతో వృత్తాంతము ఆరంభమై, అబ్రాహాము ముసలివాడై మరణించుటతో ముగుస్తుంది. కొన్నిసార్లు, అబ్రాహాము జీవితములోని పలు ఉపాఖ్యానముల మధ్య సూచనలు మరియు స్పష్టమైన సంబంధములు కనిపిస్తాయి. కాని పాత నిబంధనలోని ఇతర భాగములతో పోల్చితే, అబ్రాహాము జీవిత వృత్తాంతములో పదిహేడు స్వతంత్ర ఉపాఖ్యానముల యొక్క క్రమము కనిపిస్తుంది. అబ్రాహాము జీవితములోని సన్నివేశములను నివేదించుటకు మరియు మోషే యొక్క వాస్తవిక ఇశ్రాయేలీయ పాఠకులకు కొన్ని పాఠములను బోధించుటకు ప్రతి ఉపాఖ్యానము రూపొందించబడింది. మోషే వారిని ఐగుప్తులో నుండి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వాగ్దాన దేశము వైపుకు నడిపించుచుండగా, ఈ ఉపాఖ్యానములలో ప్రతి ఒక్కటి వారి జీవితములకు ఎంతో ఉపయోగకరముగా ఉండినది, మరియు అలాగే నేటి మన జీవితములకు కూడా ఎంతో ఉపయోగకరముగా ఉన్నది.

అబ్రాహాము జీవితము యొక్క మూల ఉపాఖ్యానములను పరిచయం చేశాము కాబట్టి, ఇప్పుడు ఈ భాగములు ఏ విధంగా ఐక్యత కలిగియున్నాయో చూచుటకు సిద్ధముగా ఉన్నాము. అబ్రాహాము వృత్తాంతము ఏ విధంగా ఐక్యపరచబడినది? ఏ తర్కము వాటిని క్రమపరుస్తుంది? సులువైన మాటలలో, అబ్రాహాము జీవితము యొక్క ఉపాఖ్యానములు కొన్ని శీర్షికల ఆధారముగా అమర్చబడినవి మరియు ఈ అమరికలు ఐదు సౌష్టవ లేక సమతుల్య దశలను రూపొందిస్తాయి.

## అమరిక

మొదటిగా, మనము ఊహించు విధముగానే పితరుని జీవితము యొక్క ఆరంభములో, మోషే నివేదిక అబ్రాహాము యొక్క నేపథ్యము మరియు దేవునితో ఆదిమ అనుభవాలతో ఆరంభమవుతుంది. ఈ భాగములో: అబ్రాహాము యొక్క దయనొందిన వంశావళి, అతని విఫలమగు తండ్రి, మరియు అతడు కనానుకు వలస వెళ్లుట ఉన్నాయి. అబ్రాహాము యొక్క కుటుంబ నేపథ్యము మరియు వాగ్దాన దేశములోనికి అతని ప్రవాసము మీద దృష్టి పెడుతూ అబ్రాహాము దేవునితో ఒక విశేషమైన అనుబంధములోనికి ఎలా ప్రవేశించాడో ఈ అధ్యాయములు వివరిస్తాయి.

అబ్రాహాము జీవితములోని రెండవ ఉపాఖ్యానముల గుంపు, 12:10 నుండి 14:24 వరకు ఇతర ప్రజలతో అబ్రాహాము కలిగియుండిన ఆరంభ సంబంధముల మీద దృష్టిపెడుతుంది. దీనిలో ఐగుప్తు నుండి అతని విమోచన, లోతుతో అతని సంఘర్షణ, మరియు అతడు లోతును విడిపించుట ఉన్నాయి. ఈ మూడు ఉపాఖ్యానములు ఐక్యముగా ఉన్నాయి ఎందుకంటే ఇవి అనేక ప్రజల గుంపుల ప్రతినిధులను అబ్రాహాము ఎదుర్కొనుట మీద, మరియు వారితో సంకర్షించుట మీద దృష్టిపెడతాయి. ఈ అధ్యాయములలో, పితరుడు ప్రధానంగా ఐగుప్తు ఫరోతో, అతని అన్న కొడుకు లోతుతో, దండెత్తిన రాజులతో, సొదొమ రాజుతో మరియు షాలేము రాజైన మెల్కీసెదెకుతో వ్యవహరించాడు.

మూడవ భాగము మరియు అబ్రాహాము జీవితము యొక్క కేంద్ర భాగము 15:1-17:27లో అబ్రాహాముతో దేవుడు చేసిన నిబంధనా అనుబంధము మీద దృష్టిపెడుతుంది. పితరుని జీవితములోని ఈ భాగములో మూడు ఉపాఖ్యానములు ఉన్నాయి: అబ్రాహాము యొక్క నిబంధనా వాగ్దానములు, హాగరు విషయములో అబ్రాహాము యొక్క వైఫల్యము, మరియు అబ్రాహాము యొక్క నిబంధనా అర్హతలు.

18:1-21:34లో కనిపించు నాల్గవ భాగము, ఇతర ప్రజలతో అబ్రాహాము తరువాత చేసిన సంపర్కములను ప్రస్తావిస్తుంది. ఇవి అబ్రాహాము ఇతర ప్రజల గుంపులతో చేసిన సంపర్కముల మీద దృష్టిపెడతాయి కాబట్టి ఈ అధ్యాయములు ప్రధానంగా ఐక్యత కలిగియుంటాయి. ఈ అధ్యాయములు సొదొమ గొమొర్రాల సందర్భములో అబ్రాహామును వర్ణిస్తాయి. అబీమెలెకు కొరకు అబ్రాహాము చేసిన విజ్ఞాపన, ఇస్సాకు మరియు ఇష్మాయేలులకు అనుబంధములో అబ్రాహాము, మరియు అబీమెలెకుతో అబ్రాహాము చేసిన ఒడంబడికను దీనిలో మనము చూస్తాము. లోతు మరియు అతని కుటుంబముతో పితరుడు ఎలా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సంకల్పించాడో, సొదొమ గొమొర్రాలలోని ప్రజలతోను, ఫిలిష్తీయుడైన అబీమెలెకు రాజుతోను అతడు ఎలాంటి అనుబంధము కలిగియున్నాడో ఈ నాలుగు ఉపాఖ్యానములు మరిఎక్కువగా వర్ణిస్తాయి.

మనము ఊహించునట్లే, 22:1-25:18లో ఉన్న పితరుని జీవితము యొక్క ఐదవ మరియు ఆఖరి భాగము, అబ్రాహాము జీవితము యొక్క ముగింపును గూర్చిన, ముఖ్యముగా అతని వారసులు మరియు మరణమును గూర్చిన విషయములను ప్రస్తావిస్తుంది. *దేవుడు* అబ్రాహామును ఏ విధంగా *పరీక్షించాడో ఇది నమోదు చేస్తుంది.* ఇది అబ్రాహాము సమాధి కొరకు భూమిని కొనుటను నివేదిస్తుంది. ఇది అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకు కొరకు భార్యను కనుగొనుటను నివేదిస్తుంది. మరియు ఇది అబ్రాహాము మరణమును కూడా నమోదు చేస్తుంది. *ఈ అధ్యాయములు* అబ్రాహాము భార్యయైన శారా మీద మరియు అతని కుమారుడైన ఇస్సాకు (అబ్రాహాము యొక్క నిజమైన వారసుడు) మీద దృష్టిపెట్టి, అబ్రాహాము యొక్క ఇతర భార్యలు మరియు వారి కుమారుల కంటే వీరికి ఎక్కువ ఘనతను ఇస్తాయి.

అబ్రాహాము జీవితము యొక్క ఉపాఖ్యానములు ఒకదానికొకటి స్వతంత్రముగా ఉన్నాయి కాబట్టి, అబ్రాహామును గూర్చి ప్రజలు మొదటిసారి చదివినప్పుడు, వారు లక్ష్యము లేకుండా ఒక సన్నివేశములో నుండి మరొక సన్నివేశములోనికి భ్రమిస్తున్నారు అన్నట్లు అనిపిస్తుంది. ఎలాంటి ముందు ఆలోచన లేక ప్రణాళిక లేకుండా మోషే ఒక్కొక్క సన్నివేశమును ప్రస్తావించాడు అన్నట్లుగా వారు అబ్రాహామును గూర్చిన వృత్తాంతములను చదువుతారు. అయితే ఈ మొదటి ఆలోచన తరువాత కూడా, అబ్రాహాము జీవితమును గూర్చిన వృత్తాంతములు కేంద్ర అంశములను తెలుపు ఉపాఖ్యానముల గుంపులుగా క్రమపరచబడ్డాయి. అబ్రాహామును గూర్చి తాను చెప్పగోరిన దానిని మోషే వాస్తవానికి ప్రణాళిక ప్రకారంగా వ్రాశాడని మన సులువైన ఐదు-దశల ఆకారము బయలుపరుస్తుంది. విశాల దృక్పథములో అబ్రాహాము జీవితము యొక్క నివేదిక ఒక సౌష్టాకార నాటిక ఆకారమును తీసుకుంటుంది. ప్రతి భాగము నాటికలోని సమాంతర భాగముతో సమతుల్యత కలిగియుంటుంది.

11:10-12:9లో, అబ్రాహాము కుటుంబ నేపథ్యము మీద మరియు దేవునితో అతని యొక్క ఆరంభ అనుభవాల మీద దృష్టి సారించబడుటను మనము చూస్తాము. ఈ మొదటి ఆలోచనలకు భిన్నముగా, 22:1-25:18లో ఉన్న ముగింపు మాటలు అబ్రాహాము యొక్క చివరి సంవత్సరముల మీద మరియు అతని వారసుల మీద దృష్టిపెడతాయి.

అంతేగాక, అబ్రాహాము జీవితములోని రెండవ భాగములో ఇతర గోత్రములు మరియు దేశములలోని ప్రజలతో అబ్రాహాము కలిగియుండిన సంపర్కములను గూర్చిన ఉపాఖ్యానములు ఉన్నాయి. మరియు వృత్తాకార సౌష్టత ద్వారా, రెండవ భాగములో ప్రస్తావించబడిన అవే అంశములకు తిరిగివెళ్తూ, అబ్రాహాము జీవితము యొక్క నాల్గవ భాగము ఇతరులతో అబ్రాహాము యొక్క సంపర్కాలను గూర్చిన మరికొన్ని ఉదాహరణల మీద మరొకసారి దృష్టిపెడుతుంది.

చివరిగా, అబ్రాహాము జీవితము యొక్క మధ్య భాగములో, దేవునితో అబ్రాహాము యొక్క నిబంధన మీద దృష్టిపెట్టు మూడు ముఖ్యమైన అధ్యాయములు ఉన్నాయి. ఈ అధ్యాయములు అబ్రాహాము జీవితమునకు కేంద్ర బిందువుగా ఉన్నాయి, మరియు అబ్రాహాము అతని వారసులు దేవునితో కలిగియున్న నిబంధనా అనుబంధము యొక్క ప్రధాన క్రియాశీలకములను వివరిస్తాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మోషే తన కథనమును చాలా జాగ్రత్తగా చిత్రీకరించాడని ఈ అధ్యాయముల యొక్క ఆకారము బయలుపరుస్తుంది. అతని జీవితములోని పలు విషయముల వైపుకు ఆసక్తిని మళ్లించుటకు ఇశ్రాయేలు మొదటి పితరుని యొక్క సాహిత్య చిత్రమును అతడు నిర్మించాడు: ఆశీర్వాదము కొరకు అబ్రాహాము యొక్క ఎంపిక మరియు అతని అర్హమైన వారసుడు, అబ్రాహాము యొక్క మునుపటి మరియు తరువాతి సంకర్షణలు, మరియు దేవునితో అబ్రాహాము యొక్క నిబంధనా అనుబంధం. మరియు మనము చూడబోతునట్లు, మోషే మొదటిగా ఈ వృత్తాంతములను వ్రాసిన ఇశ్రాయేలీయుల అవసరతలకు అనుగుణంగా ఈ సాహిత్య దృష్టి రూపొందించబడింది. మోషే ఇశ్రాయేలీయులను వాగ్దాన దేశము వైపుకు నడిపించుచుండగా వారు అబ్రాహాము అడుగుజాడలలో ఏ విధంగా నడవాలో అబ్రాహాము జీవితము వారికి నేర్పించింది. మరియు ఆదికాండములోని ఈ భాగమును మనము పరిశీలించుచుండగా, ఈ ఉద్దేశ్యపూర్వక నిర్మాణము యొక్క ప్రాముఖ్యతను మరల మరల మనము చూడబోతున్నాము.

అబ్రాహాము జీవితము యొక్క సాహిత్య నిర్మాణమును మనము చూశాము కాబట్టి, అబ్రాహాము జీవితము యొక్క నిర్మాణము మరియు విషయములను గూర్చిన మన పాఠములోని రెండవ అంశమును ఇప్పుడు మనము చూడవలసియున్నది. ఈ అధ్యాయములలోని విషయములను వర్ణించుటకు అనేక మార్గములు ఉన్నప్పటికీ, మనము సూచించిన ఆకారము ఈ అధ్యాయముల యొక్క ముఖ్య అంశములతో అనుసంధానముగా ఉన్నదని మనము చూస్తాము.

## ముఖ్య అంశములు

అబ్రాహాము జీవితమంత సుదీర్ఘమైన, క్లిష్టమైన ఏ లేఖన భాగము యొక్క ముఖ్య అంశములనైనా వర్ణించుట కష్టమని చెప్పవలసిన అవసరం లేదు. ఈ అధ్యాయములలో కనిపించు ప్రతి మూలాంశమును లేక అంశమును ప్రస్తావించుట అసాధ్యము. అయితే మిగిలినవాటి కంటే ప్రాముఖ్యమైన అనేక మూలాంశములను గుర్తించుట మాత్రం సాధ్యమే. మరియు మనము చూడబోవుచున్నట్లు, ఈ అధ్యాయములలోని ముఖ్య అంశములు అబ్రాహాము జీవిత వృత్తాంతములను ఐక్యపరచుతాయి, మరియు అబ్రాహాము జీవితము నుండి తన వాస్తవిక ఇశ్రాయేలీయ పాఠకులు నేర్చుకోవాలని మోషే కోరిన ముఖ్య ఆలోచనలను అర్థము చేసుకొనుటలో మనకు సహాయపడతాయి. దీనికి మించి, లేఖనములోని ఈ భాగము నుండి మనము ఏమి నేర్చుకోవాలని దేవుడు కోరుచున్నాడో ఈ ముఖ్య అంశములలో మనము చూడవచ్చు.

అబ్రాహాము జీవితము యొక్క ముఖ్య అంశములను మనము రెండు విధాలుగా చూద్దాము: మొదటిగా, అబ్రాహాము జీవితము యొక్క నాలుగు ముఖ్యమైన అంశములను పరిచయం చేయు ఒక కీలకమైన వాక్యభాగమును మనము పరీక్షిద్దాము. మరియు రెండవదిగా, అబ్రాహాము జీవితమును గూర్చిన అధ్యాయములలో ఈ అంశములు ఏ విధంగా విశదపరచబడ్డాయో మనము చూద్దాము. అబ్రాహాము వృత్తాంతములోని అంశములను పరిచయం చేయు కీలకమైన వాక్యభాగమును మొదట చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## కీలక వాక్యభాగము

అబ్రాహాము జీవిత వృత్తాంతము యొక్క ఆరంభములో, ఆదికాండము 12:1-3లో అబ్రాహాముకు దేవుడిచ్చిన పిలుపును గూర్చి ఉన్నదని మీకు గుర్తుందనుకుంటాను. అబ్రాహాము మెసపొతమియలోని ఊరులో నివాసముంటున్నప్పుడే వాగ్దాన దేశమునకు వెళ్లుటకు దేవుడు అబ్రాహామును పిలిచాడు. ఈ వచనములు అబ్రాహాము జీవిత వృత్తాంతములోని కొన్ని అత్యంత ప్రాముఖ్యమైన మూలాంశములను పరిచయం చేస్తాయని అనేక సంవత్సరాలుగా వ్యాఖ్యానకర్తలు గుర్తించారు. ఈ వచనాలలో మోషే ఏమని వ్రాశాడో ఒకసారి గమనించండి:

> యెహోవా - నీవు లేచి నీ దేశమునుండియు నీ బంధువుల యొద్దనుండియు నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము. నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు. నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను; భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడును అని అబ్రాముతో అనగా (నెను) (ఆది. 12:1-3).

ఈ మూడు వచనములు చాలా ప్రాముఖ్యమైనవి మరియు వీటిని అనేక విధాలుగా క్రోడీకరించవచ్చు. వ్యాకరణ స్థాయిలో, 1వ అధ్యాయము యొక్క మొదటి భాగములో ఇవి ఒక పరిచయంతో ఆరంభమవుతాయి. ఇవి తరువాత అబ్రాహాముతో దేవుడు పలికిన మాటలతో కొనసాగుతాయి, వీటిని రెండు భాగములుగా విభాగించవచ్చు. మొదటి భాగము, 1వ వచనము యొక్క రెండవ భాగము మరియు ఇంచుమించు 2వ వచనము అంతటిలో ఒక ఆజ్ఞ, దాని తరువాత మూడు స్వతంత్ర క్రియారూపక వ్యక్తీకరణలు ఉన్నాయి. దేవుడు అబ్రాహాముతో పలికిన మాటలలోని రెండవ భాగము 2వ వచనము యొక్క చివరి భాగములోను మరియు మూడవ వచనములోను ఉన్నది. రెండవ భాగము కూడా మొదటి భాగములోని వ్యాకరణ పద్ధతినే అనుసరిస్తుంది. ఇది ఒక ఆజ్ఞ ద్వారా పరిచయం చేయబడుతుంది, దాని తరువాత మూడు స్వతంత్ర క్రియారూపక వ్యక్తీకరణలు ఉన్నాయి. ఆది. 12:1-3 యొక్క ఈ మూడు విభాగములను చూచుట ద్వారా, ఈ వాక్యభాగము యొక్క ప్రాముఖ్యతను గూర్చిన కొన్ని మెళకువలను మనము కనుగొనవచ్చు.

### పరిచయం

1వ వచనంలో అబ్రాహాముతో దేవుడు పలికిన మాటలను మోషే పరిచయం చేసిన సులువైన విధానమును మొదట వినండి:

> యెహోవా....అబ్రాముతో అనగా (ఆది. 12:1, 3).

ఈ మాటలో ఉన్న క్రియ "యెహోవా అనగా"కు బదులుగా "యెహోవా **అనెను**" అని అనువదించబడాలని అనేకమంది ఆధునిక అనువాదకులు సరిగానే గుర్తించారు. ఈ అనువాదము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రాముఖ్యమైనది ఎందుకంటే అపొ. 7:2-4లో ఉన్న స్తెఫెను ప్రసంగం ప్రకారం, అబ్రాహాము తండ్రియైన తెరహు హారానులో మరణించక ముందు అబ్రాహాము ఊరులో పిలుపును పొందుకున్నాడు. అయితే ఆదికాండము యొక్క సాహిత్య చిత్రీకరణలో, 11:32లో తెరహు మరణించాడు అని మనము చూస్తాము, తరువాత ఆది. 12:1లో దేవుడు అబ్రాహామును పిలిచాడని నేర్చుకుంటాము. ఈ కారణం చేత, ఆదికాండము 12:1 గతమును, మునుపు జరిగిన దానిని తెలియజేస్తుంది, కాబట్టి ఇది "యెహోవా అనెను" అని అనువదించబడాలి. దేవునికి స్పందిస్తూ అబ్రాహాము ఏమి చేయక ఉండిన మునుపటి కాలమును, అనగా అతడు వాగ్దాన దేశమునకు ప్రయాణమగుటకు ముందు కాలమును ఈ వచనము జ్ఞాపకం చేసుకుంటుంది.

## మొదటి భాగము

ఈ పరిచయం తరువాత, దేవుడు అబ్రాహాముతో పలికిన మాట యొక్క మొదటి భాగములోనికి మనము వచ్చాము. ఈ మొదటి భాగము ఒక ఆజ్ఞార్థకమైన క్రియతో ఆరంభమై ఒక ఆజ్ఞను సూచిస్తుంది. ఆది. 12:1లో మనము ఈ మాటలను చదువుతాము:

> **నీవు లేచి నీ దేశమునుండియు నీ బంధువుల యొద్దనుండియు నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము (ఆది. 12:1).**

ఇక్కడ మనము చూస్తునట్లు, ఈ భాగము ఒక ఆజ్ఞతో మొదలవుతుంది, "లేచి" (లేక NIV దీనిని "విడిచి ... వెళ్లుము" అని క్రోడీకరిస్తుంది). దేవుడు అబ్రాహామును ఏదో చేయమని ఆజ్ఞ ఇచ్చాడు: కనాను దేశమునకు వెళ్లమని. ఇది దేవుడు పితరునికి ఇచ్చిన మొదటి మరియు ప్రాధమికమైన ఆజ్ఞ.

వాగ్దాన దేశమునకు వెళ్లమని ఆజ్ఞ ఇచ్చిన తరువాత, దేవుడు అబ్రాహాముతో పలికిన మాటల యొక్క మొదటి భాగము మూడు భాగములుగా విభజించబడుతుంది మరియు ఇది 2వ వచనము యొక్క మొదటి భాగములో మూడు స్వతంత్ర క్రియారూపక వ్యక్తీకరణలతో సూచించబడింది. ఆది. 12:2ను మరొకసారి చూడండి:

> **నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును (ఆది. 12:2).**

దేవుడు అబ్రాహామును పిలచినప్పుడు అతనికి ఇచ్చిన ఆశీర్వాదముల మీద ఈ మాటలు దృష్టిపెడతాయి. మొదటిగా, తాను అబ్రాహామును గొప్ప జనముగా చేస్తానని దేవుడు అబ్రాహాముకు చెప్పాడు. రెండవదిగా, అబ్రాహాముకు ఐశ్వర్యమునిచ్చి దీవిస్తానని ఆయన చెప్పాడు. మూడవదిగా, అబ్రాహాముకు, అతని వారసులకు గొప్ప పేరును లేక ఖ్యాతిని ఇస్తానని ఆయన చెప్పాడు.

## రెండవ భాగము

ఇప్పుడు అబ్రాహాముతో దేవుడు పలికిన మాటల యొక్క రెండవ భాగమును మనము చూస్తున్నాము. అనేక ఆధునిక అనువాదములు దీనిని చూచుటలో మనకు సహాయం చేయనప్పటికీ,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అబ్రాహాముతో దేవుడు పలికిన మాటల యొక్క రెండవ భాగము మొదటి భాగము యొక్క వ్యాకరణ నిర్మాణమును పోలియున్నది. ఇది కూడా ఒక ఆజ్ఞతో ఆరంభమవుతుంది మరియు తరువాత మూడు స్వతంత్ర క్రియారూపక వ్యక్తీకరణములు ఉన్నాయి. ఆది. 12:2-3లో మనము ఈ మాటలను చదువుతాము:

> నీవు ఆశీర్వాదముగా నుందువు. నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను; భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడును (ఆది. 12:2-3).

"నీవు ఆశీర్వాదముగా నుందువు" అని అనువదించబడిన హెబ్రీ క్రియాపదము ఇక్కడ ఆజ్ఞార్థక రూపములో ఉంది, మరియు 1వ వచనములోని "వెళ్లుము" అను ఆజ్ఞకు సమాంతరముగా రూపొందించబడింది. కాని ఇక్కడ ఇవ్వబడిన ఆజ్ఞార్థకము ఒక ఆజ్ఞ వలె పనిచేయదు. దీనిని అనేక విధాలుగా అనువదించవచ్చు: "మరియు నీవు ఆశీర్వాదముగా నుందువు," లేక "మరియు నీవు ఆశీర్వాదముగా నుందువుగాక," లేక, "మరియు నీవు నిశ్చయముగా ఆశీర్వాదముగా నుందువు." ఏది ఏమైనా, ఈ ఆజ్ఞార్థకము ఆలోచనలో ఒక ముఖ్యమైన పరివర్తనను సూచిస్తుంది. ఇది అబ్రాహాము ఆశీర్వాదమును పొందుకొనుట (2వ వచనములోని మొదటి భాగములో మనము చూసినట్లు) నుండి అబ్రాహాము ఇతరులకు ఆశీర్వాదముగా ఉంటాడు అన్నట్లు మార్పు చెందింది.

రెండవ ఆజ్ఞార్థక రూపము తరువాత కూడా మూడు స్వతంత్ర క్రియారూపక వ్యక్తీకరణములు ఉన్నాయి. ఈ మూడు క్రియా పదములు అబ్రాహాము ఇతరులకు ఆశీర్వాదముగా ఉండు ప్రక్రియను సూచిస్తాయి. మొదటిగా, "నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను..." అని దేవుడు చెప్పాడు, అనగా అబ్రాహాముతో సరిగా వ్యవహరించినవారికి దేవుడు మంచి యీవులను అనుగ్రహిస్తాడు. ప్రజలు అబ్రాహాముతో సరిగా వ్యవహరించినప్పుడు, దేవుడు వారితో సరిగానే వ్యవహరిస్తాడు. రెండవదిగా, "నిన్ను దూషించువాని శపించెదను ..." అని దేవుడు వాగ్దానం చేశాడు, అనగా అబ్రాహామును ఉపేక్షించినవారిని దేవుడు శపిస్తాడు. అబ్రాహాముకు శత్రువులైనవారితో కఠినముగా వ్యవహరించుట ద్వారా అతనిని కీడు నుండి తప్పిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు. కాని మూడవదిగా, "భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడును" అని దేవుడు చెప్పాడు. పైపైన చూస్తే, ఈ మూడవ మాట అబ్రాహాము యొక్క శత్రువులను శపిస్తాను అను ఆలోచనకు వ్యతిరేకముగా ఉన్నట్లు అనిపిస్తుంది, కాని అబ్రాహాము మిత్రులను దీవించి, శత్రువులను శపించు రెండింతల ఆశీర్వాదము ద్వారా దేవుడు తుదకు అతని ఆశీర్వాదములను భూమి మీద ఉన్న కుటుంబములన్నిటికి వ్యాపింపజేస్తాడు. కాబట్టి ఆదికాండము 12వ అధ్యాయములోని ఆరంభ వాక్యముల యొక్క వ్యాకరణము మూడు ముఖ్య భాగములుగా విభాగించబడుతుంది: పరిచయం, దేవుడు అబ్రాహామునకిచ్చు ఆశీర్వాదముల మీద దృష్టి మరియు అబ్రాహాము ద్వారా దేవుడు లోకమంతటకి కలుగజేయు ఆశీర్వాదముల మీద దృష్టి.

ఆదికాండము 12వ అధ్యాయములో ఉన్న ఈ వచనముల యొక్క నిర్మాణమును అర్థము చేసుకొనుట ఎంతో ప్రాముఖ్యమైనది ఎందుకంటే, అనేక విధాలుగా ఆదికాండములో అబ్రాహామును గూర్చిన వృత్తాంతములు అబ్రాహాముతో దేవుడు చేసిన ఈ వాగ్దానములు అతని జీవితములో ఏ విధముగా నెరవేరినవో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఉదాహరిస్తాయి. పితరుని గూర్చి మోషే వ్రాయుచుండగా, దేవుడు అబ్రాహామును వాగ్దాన దేశమునకు పిలచినప్పుడు ఆయన అతనితో పలికిన మాటల మీద విశేషమైన దృష్టిని పెట్టి ఈ వృత్తాంతములను వ్రాశాడు.

ఈ వ్యాకరణ నిర్మాణమును మనస్సులో ఉంచుకొని, ఆది. 12:1-3లో నుండి అబ్రాహాము జీవితములోని ముఖ్య అంశములు ఏ విధంగా విశదపరచబడతాయో చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## విశదపరచబడుట

ఈ వచనములలో నాలుగు ప్రధానమైన అంశములు కనిపిస్తాయని మనము చూద్దాము. అబ్రాహాము పట్ల చూపబడిన దేవుని కృపను చూస్తూ ఆరంభిద్దాము. తరువాత అబ్రాహాము దేవుని పట్ల చూపవలసియుండిన స్వామిభక్తిని, అబ్రాహామునకు ఇవ్వబడిన దేవుని ఆశీర్వాదములను, మరియు చివరిగా అబ్రాహాము ద్వారా దేవుని ఆశీర్వాదములను మనము చూద్దాము.

### దేవుని కృప

అబ్రాహాము జీవితములో అనేక సార్లు అగుపడు మొదటి మూలాంశము ఏమనగా, అబ్రాహాముతో దేవుని అనుబంధము ఆయన కృప మీద ఆధారపడియుండెను. ఆదికాండము 12:1లోని పరిచయ పలుకులలో దేవుని కృప చాలా స్పష్టమైన రీతిలో ప్రత్యక్షమైయ్యింది. ఇంతకు ముందు చూసినట్లు, అక్కడ మనము ఈ మాటలను చదువుతాము:

> **యెహోవా .... అబ్రాముతో అనగా (ఆది. 12:1, 3).**

అబ్రాహాము దేవునికి ఎలాంటి సేవా చేయకముందే అబ్రాహాము జీవితములోనికి దేవుడు ప్రవేశించాడు కాబట్టి దేవునితో అబ్రాహాము అనుబంధము స్థిరపడింది అని ఈ సులువైన మాటలు మోషే యొక్క వాస్తవిక శ్రోతలకు జ్ఞాపకం చేశాయి.

అబ్రాహాము యొక్క పిలుపు అతని యౌవ్వన కాలములోనే కలిగింది. అతడు కనానుకు ప్రయాణమవ్వలేదు; అతడు శత్రువులను జయించలేదు; అతడు నిబంధనా నమ్మకత్వమునకు సమర్పణ చూపలేదు; సొదొమ గొమొఱ్ఱాలో ఉన్న నీతిమంతుల నిమిత్తము ప్రార్థించలేదు; అతడు ఏ విధమైన విశ్వాస పరీక్షలోను జయమును పొందియుండలేదు. భిన్నముగా, అబ్రాహాము పట్ల కృపను చూపుట దేవునికి నచ్చింది కాబట్టి తనకు విశేషమైన సేవకునిగా ఉండుటకు దేవుడు అబ్రాహామును పిలిచాడు.

ఇప్పుడు, అబ్రాహాము దేవునితో నడిచిన ఆరంభ దినములలో మాత్రమే దేవుని కృప చూపబడలేదు అను మాట వాస్తవము. దేవుని కృప అబ్రాహామును గూర్చిన వృత్తాంతములన్నిటినిలో కనిపిస్తుంది ఎందుకంటే పితరుని జీవితములోని ప్రతి మలుపులో దేవుడు అతనికి కనికరమును చూపాడు. అబ్రాహాము పాపి కాబట్టి, అన్నివేళల అబ్రాహాము దేవుని కనికరము యొక్క అవసరతలో ఉండెను. ఉదాహరణకు,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అబ్రాహాము యొక్క రక్షణ నీతి కూడా కనికరముతో ఇవ్వబడిన బహుమానము అని సుపరిచిత వచనమైన ఆది. 15:6లో మనము చూస్తాము. అక్కడ ఇలా వ్రాయబడియున్నది:

> అతడు యెహోవాను నమ్మెను; ఆయన అది అతనికి నీతిగా ఎంచెను (ఆది. 15:6).

రోమా. 4:3 మరియు గలతీ. 3:6లో అపొస్తలుడైన పౌలు సూచించినట్లు, దేవుడు అబ్రాహామునకు నీతిని ఇచ్చుట ఇది సత్క్రియల ఫలితము కాదుగాని, కృపా కార్యమే అని సూచిస్తుంది. దేవుని కృప మరియు కనికరము ద్వారా మాత్రమే అబ్రాహాము దేవుని నుండి దీనిని మరియు అనేక ఆశీర్వాదములను పొందుకున్నాడు.

క్రైస్తవులుగా మన జీవితములలో దేవుని కృప యొక్క ప్రాముఖ్యత మనందరికీ తెలుసు. దేవుడు తన కృప ద్వారా ఆయనతో మన అనుబంధమును ఆరంభిస్తాడని మనకు తెలుసు మరియు ఆయన కృప ద్వారా ఆయనతో మన అనుబంధములో ఆయన మనలను కొనసాగిస్తాడని మనకు తెలుసు. దేవుని కనికరము లేకుండా మనమెక్కడ ఉండేవారము? అబ్రాహాము జీవితములో కూడా ఇదే వాస్తవమైయుండెను. అంతేగాక, మోషే అబ్రాహామును గూర్చి వ్రాసిన ఇశ్రాయేలీయుల జీవితములకు కూడా దేవుని కృప ఎంతో ప్రాముఖ్యమైనదిగా ఉండెను. వారు కూడా తమ జీవితములలో అనుదినము దేవుని కనికరము యొక్క అవసరతను కలిగియుండిరి. మరియు ఈ కారణము చేత, అబ్రాహాము జీవితమును గూర్చిన వృత్తాంతములను మోషే వ్రాసినప్పుడు, అతడు మరలా మరలా వారి దృష్టిని దేవుని కృప వైపుకు ఆకర్షించాడు.

## అబ్రాహాము చూపిన స్వామిభక్తి

దేవుని కృప అను అంశముతో పాటుగా, ఆదికాండము 12:1-3 అబ్రాహాము చూపిన స్వామిభక్తిని కూడా ఉద్ఘాటిస్తుంది అని మనము గుర్తించాలి. కేవలం తన కృపను పొందుకొనుట కొరకు మాత్రమే దేవుడు అబ్రాహామును ఎన్నుకోలేదు; అబ్రాహాము నమ్మకమైన విధేయతతో స్పందించు విధముగా దేవుడు పితరునికి కనికరమును చూపాడు. మనము ఇంతకు ముందు చూసినట్లు, ఆదికాండము 12:1లోని మొదటి ఆజ్ఞార్థకము అబ్రాహాము ఒక ఆచరణాత్మక రీతిలో యెహోవాకు నమ్మకత్వమును చూపవలసిన బాధ్యత కలిగియున్నాడని వక్కాణిస్తుంది. అక్కడ దేవుడు అతనిని ఇలా ఆజ్ఞాపించాడు:

> నీవు లేచి నీ దేశమునుండియు నీ బంధువుల యొద్దనుండియు నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము (ఆది. 12:1).

ఈ దైవిక పిలుపుకు అబ్రాహాము ఎంతో నమ్మకత్వమును చూపవలసియుండెను అని ఊహించుట అంత కష్టమేమికాదు. అతడు తన దేశమును మరియు తన తండ్రి యింటిని విడచి అతనికి చూపబోవు ప్రదేశమునకు వెళ్లవలసియుండెను. అవును, దేవుడు అబ్రాహామునకు కనికరమును చూపాడు, కాని అబ్రాహాము కూడా దేవునికి లోతైన నమ్మకమైన సేవ చేయవలసి యుండెను.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దురదృష్టవశాత్తు, అనేకమంది క్రైస్తవులు అబ్రాహామును గూర్చి దేవుని మీద నమ్మకము మరియు విశ్వాసమునకు మాదిరిగా మాత్రమే ఆలోచన చేస్తారు. ఇది అబ్రాహాము జీవితములో ఒక ప్రాముఖ్యమైన అంశము మరియు ఇది అనేక క్రొత్త నిబంధన లేఖన భాగములలో ఉద్ఘాటించబడినది. అయితే విధేయత చూపమని, ఆయనను నమ్మకముగా సేవించమని దేవుడు అబ్రాహాముకు ఆజ్ఞాపించాడు అను సత్యమును మనము ఎన్నడు నిర్లక్ష్యం చేయకూడదు. దేవుడు పితరుని నుండి అనేకసార్లు సామిభక్తిని కోరాడు. ప్రతి పరిస్థితిలోను అతడు దేవునికి నమ్మకముగా ఉండవలసియుండెను.

అబ్రాహాము దేవునికి స్వామిభక్తిని చూపవలసిన అత్యంత నాటకీయమైన ఉదాహరణను మనము ఆదికాండము 22వ అధ్యాయములో చూస్తాము, అక్కడ అబ్రాహాము తన కుమారుని కంటే దేవుని ఎక్కువగా ప్రేమించాడని రుజువుచేయుటకు అతని కుమారుడైన ఇస్సాకును బలి ఇవ్వమని దేవుడు పితరునికి ఆజ్ఞాపించాడు. దీని కంటే ఉన్నతమైన పరీక్షను గూర్చి మనము ఊహించలేము.

ఈ విధముగాను, అనేక ఇతర విధములుగాను అబ్రాహాము నమ్మకత్వమును చూపవలసియుండినను, అబ్రాహాము కలిగియుండిన అత్యంత ప్రాముఖ్యమైన బాధ్యతలలో ఒక దానిని ఆది. 12:1 స్పష్టము చేస్తుంది. అక్కడ, దేవుడు ఇలా సెలవిచ్చాడు:

> **నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము (ఆది. 12:1).**

ఈ వాక్యభాగము తెలియపరచుచున్నట్లు, దేవుడు చూపించు దేశమునకు అబ్రాహాము వెళ్లవలసియుండెను. అబ్రాహాము వాగ్దాన దేశమును స్వాధీనపరచుకొనవలసియుండెను, మరియు పితరుని గూర్చిన వృత్తాంతములలో చాలాసార్లు ఈ అంశము ప్రత్యక్షమవుతుంది. పితరుడు వాగ్దాన దేశములోనికి వెళ్లుట దేవుని యొక్క విశాలమైన ప్రణాళికలో అబ్రాహాముకు మరియు అతని నమ్మకమైన వారసులకు ఎంతో ప్రాముఖ్యమైన విషయముగా ఉండెను. అతడు స్వయంగా వాగ్దాన దేశములోనికి నడిపించుచున్న ఇశ్రాయేలీయుల కొరకు మోషే ఈ వృత్తాంతములను వ్రాశాడని జ్ఞాపకము చేసుకున్నప్పుడు, ఇక్కడ చూపిన ఈ ఉద్ఘాటన అంత ఆశ్చర్యమును కలిగించదు.

క్రీస్తు అనుచరులముగా, రక్షణ దేవుని కృప ద్వారా కలిగిన ఉచిత బహుమానమైనప్పటికీ, ఆయన ఆజ్ఞలను పాటించుటకు తగిన కృషిని చేయుట ద్వారా మనము ఆయనకు కృతజ్ఞతను చూపాలని దేవుడు ఆశించుచున్నాడు. మోషే కూడా ఈ నియమమును అర్థము చేసుకున్నాడు. అబ్రాహాముకు దేవుడు చూపిన కృప అబ్రాహాము దేవుని పట్ల నమ్మకముగా ఉండునట్లు అతనిని నడిపించింది అని మనకు తెలుసు. ఈ కారణము చేత, మనము అబ్రాహాము యొక్క జీవితమును అధ్యయనం చేయుచుండగా స్వామిభక్తిని చూపవలసిన అవసరత అనేకసార్లు కనిపిస్తుంది అని మనము చూడబోతున్నాము. తన వాస్తవిక ఇశ్రాయేలీయ శ్రోతలను గూర్చి మోషేకు తెలుసు. దేవుని ఎదుట నమ్మకముగా జీవించుట యొక్క ప్రాముఖ్యతను వారు మరచిపోయే అవకాశము ఉండినది. ఐగుప్తు నుండి విమోచించి దేవుడు వారికి ఎంతో కనికరమును చూపి, వారిని అరణ్యములో భద్రపరచినప్పటికీ, వారు దేవుని ఆజ్ఞల నుండి వెనుదిరిగారు. ఈ కారణము చేత, అబ్రాహామును గూర్చిన వృత్తాంతములలో దేవుని పట్ల అబ్రాహాము చూపిన స్వామిభక్తి ఒక



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ముఖ్యాంశముగా ఉన్నది. నమ్మకమైన విధేయతతో దేవుని సేవించుటకు మోషే యొక్క వాస్తవిక శ్రోతలకు, మరియు నేడు మనకు కూడా ప్రోత్సాహము అవసరము కాబట్టి ఈ అంశము చాలా తరచుగా కనిపిస్తుంది.

## అబ్రాహామునకు ఆశీర్వాదములు

ఇప్పటి వరకు మనము చూసినట్లు, దేవుడు అబ్రాహాముకు ఎంతో కృపను చూపాడు, మరియు అతని నుండి నమ్మకమైన భక్తిని కోరాడు. ఆది. 12:1-3లో మనము గమనించవలసిన మూడవ అంశము ఏమనగా, అబ్రాహాము**కు** ఇవ్వబడిన ఆశీర్వాదములు. ఆది. 12:2లో దేవుడు పితరునికి ఈ మాటలను చెప్పాడని మీకు జ్ఞాపకముండే ఉంటుంది:

> నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును,
> నీవు ఆశీర్వాదముగా నుందువు.

దేవుడు పితరునికి మూడు ఆశీర్వాదములు ఇచ్చాడు. మొదటిగా, అబ్రాహాము గొప్ప జనమవుతాడని దేవుడు చెప్పాడు. అతని వారసులు లెక్కకు మించినవారవుతారు. వాస్తవానికి అతని వారసులు ఒక గొప్ప సామ్రాజ్యము, అనగా ఘనమైన దేశమవుతారు. ఆ సమయములో అబ్రాహాము మరియు అతనితో ఉన్నవారు చాలా తక్కువమందిగా ఉండిరి. మరియు అబ్రాహాముకు పిల్లలు లేరు. అయినను, ఒకదినాన అబ్రాహాము వారసులు ఆకాశ నక్షత్రముల కంటే ఎక్కువ అవుతారని దేవుడు వాగ్దానము చేశాడు.

రెండవదిగా, అబ్రాహామును ఆశీర్వదిస్తానని దేవుడు చెప్పాడు. ఏది ఏమైనా, అబ్రాహాము మరియు అతని వారసులు గొప్ప ఐశ్వర్యమను ఆశీర్వాదమును పొందుకుంటారని ఈ వ్యక్తీకరణము తెలియజేస్తుంది. అబ్రాహాము మరియు అతని వారసులు ఐశ్వర్యమును, సమృద్ధిని అనుభవిస్తారు. వారు భూమి మీద సంచరించువారిగాను, కేవలం స్థిరపడువారిగాను ఉండరు. అబ్రాహాము మరియు అతని పిల్లలు నమ్మకముగా ఉంటె, వారు గొప్ప ఐశ్వర్యమును అనుభవిస్తారు.

మూడవదిగా, దేవుని ఆశీర్వాదములో అబ్రాహాము గొప్ప పేరును కూడా పొందుకుంటాడు. మరొక మాటలో, అబ్రాహాము వాగ్దాన దేశమునకు వెళ్లి అక్కడ దేవుని నమ్మకముగా సేవిస్తే, అతని వారసుల యొక్క ఘనమైన సంఖ్య మరియు ఐశ్వర్యము, అతనికి మరియు అతని వారసులకు ప్రపంచమంతటా ఘనతను కలిగిస్తుంది. పితరునికి మరియు అతని నమ్మకమైన వారసులకు గొప్ప మహిమ కలుగుతుంది.

వాస్తవానికి, అబ్రాహాము వృత్తాంతములన్నిటిలో, ఇలాంటి ఆశీర్వాదములు అబ్రాహామునకు ఇవ్వబడినవని మోషే మరలా మరలా చూపాడు. అబ్రాహాముకు కుమారులు కలిగారు; అతడు ఒక అనుభవములో నుండి మరొక అనుభవములోనికి ప్రవేశించుచుండగా గొప్ప ఐశ్వర్యమును పొందాడు. అతడు ఆ ప్రాంతములో ఖ్యాతిని పొందాడు. ఈ వృత్తాంతములను వినిన ఇశ్రాయేలీయులకు, అబ్రాహాము పొందిన ఆశీర్వాదములు తమ భవిష్యత్ ఆశీర్వాదములను గూర్చి గొప్ప నిరీక్షణను కలిగించాయి. పితరునికివ్వబడిన వారసులు, ఐశ్వర్యము మరియు ప్రఖ్యాతి అను వరములు అబ్రాహాము యొక్క నమ్మకమైన వారసులకు దేవుడిచ్చు మరింత ఉన్నతమైన వరములకు ఛాయారూపములుగా ఉన్నాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

క్రైస్తవులముగా, మనము దేవుని యొద్ద నుండి లెక్కింపలేనన్ని ఆశీర్వాదములను పొందుకున్నాము. అవును, వాగ్దాన దేశము వైపుకు మోషేను వెంబడించిన ఇశ్రాయేలీయులు కూడా దేవుని నుండి లెక్కింపలేనన్ని ఆశీర్వాదములను పొందుకున్నారు. వారు బానిసత్వము నుండి విడిపించబడ్డారు; వారి సంఖ్య వృద్ధి చెందింది; వారి యాత్ర అంతటిలో వారికి భద్రత, కొనసాగు శక్తి ఇవ్వబడింది మరియు వారు భవిష్యత్తులో గొప్ప ఆశీర్వాదమునిచ్చు దేశము వైపుకు అనగా వాగ్దాన దేశము వైపుకు ప్రయాణము చేయుచుండిరి. కాని ఇశ్రాయేలీయులు మన వలెనె, దేవుడు వారి కొరకు చేసినవాటిని మరియు చేయబోవువాటిని మరచిపోయారు. కాబట్టి ఇశ్రాయేలీయ పాఠకుల హృదయాలు కృతజ్ఞతతో నిండునట్లు వారి జీవితములలో దేవుడు వారికి అనుగ్రహించిన ఆశీర్వాదములను గూర్చి వారికి జ్ఞాపకము చేయుటకు దేవుడు అబ్రాహాముకు అనుగ్రహించిన ఆశీర్వాదములను గూర్చి మోషే వ్రాశాడు.

## అబ్రాహాము ద్వారా ఆశీర్వాదములు

దేవుని కనికరము, అబ్రాహాము స్వామిభక్తి, మరియు అబ్రాహాముకు దేవుడిచ్చిన ఆశీర్వాదములతో పాటుగా, అబ్రాహాము ***ద్వారా*** ప్రజలందరికీ ఆశీర్వాదములు కలుగుతాయి అను సత్యము వైపుకు కూడా ఆది. 12:1-3 మన దృష్టిని ఆకర్షిస్తుంది. ఆది. 12:2-3లో దేవుడు సెలవిచ్చిన మాటలు వినండి:

> నీవు ఆశీర్వాదముగా నుందువు. నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను; భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడును (ఆది. 12:2-3).

అబ్రాహాము కేవలం ఆశీర్వాదములను పొందుకొనుట మాత్రమేగాక అతని ద్వారా భూమి మీద ఉన్న ప్రజలందరు దీవించబడతారని ఈ మాటలు వివరిస్తున్నాయి. కేవలం అబ్రాహాము జీవితమును మరియు అతని వారసుల జీవితములను వృద్ధిచేయుటకు మాత్రమే దేవుడు అతనిని వాగ్దాన దేశములోనికి పిలువలేదు. భూమి మీద ఉన్న కుటుంబములన్ని దేవుని ఆశీర్వాదములను పొందుకొనుటకు ఒక మాధ్యమముగా ఉండునట్లు దేవుడు అబ్రాహామును పిలిచాడు. అబ్రాహాము యొక్క సార్వత్రిక ఆశీర్వాదములు రెండు విధములుగా కలుగుతాయి అని ఈ వాక్యభాగము బోధిస్తుంది అని జ్ఞాపకముంచుకొనుట చాలా అవసరము. ఆది. 12:3లో దేవుడు ఇలా సెలవిచ్చాడు:

> నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను (ఆది. 12:3).

ఈ వాక్యభాగం ప్రకారం, అబ్రాహాము మానవుల మధ్య రెండంచుల-ఖడ్గముగా పని చేస్తాడు. అబ్రాహాము దేవుని కటాక్షమును పొందాడు కాబట్టి, ఇతర దేశముల ప్రజలు అబ్రాహామును ఆశీర్వదించినప్పుడు, అనగా అతనిని గౌరవించి, ఆ విధముగా అతడు సేవించుచున్న దేవుని గౌరవించినప్పుడు దేవుడు వారిని ఆశీర్వదిస్తాడు. అయితే ఇతర దేశములలోని ప్రజలు అబ్రాహామును శపించినప్పుడు లేక అతని మీద దాడి చేసినప్పుడు మరియు ఆ విధంగా అబ్రాహాము దేవుని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఉపేక్షించినప్పుడు, దేవుడు వారిని శిక్షిస్తాడు. ఇతర ప్రజల యొక్క విధి వారు అబ్రాహాముతో వ్యవహరించినదాని మీద ఆధారపడి ఉంటుంది.

తన జీవిత కాలములో, అబ్రాహాము ఫిలిష్తీయులు, కనానీయులు, ఐగుప్తీయులు, మరియు అతని అన్న కుమారుడైన లోతు వారసులైన మోయాబీయులు మరియు అమ్మోనీయులు వంటి ఇతర దేశములకు ప్రతినిధులైన అనేకమంది ప్రజలను ఎదుర్కొన్నాడు. ఈ సంపర్కములు ప్రాముఖ్యమైనవి ఎందుకంటే అబ్రాహాముతో వ్యవరించిన విధానము ఆధారముగా ఇతర ప్రజలను ఆశీర్వదించుట మరియు శపించుట ద్వారా దేవుడు తన మాటను నిలబెట్టుకున్న కొన్ని విధానములను ఇవి చూపించాయి. తన జీవిత కాలములోనే అబ్రాహాము లోకమునకు ఆశీర్వాదమయ్యాడని కూడా ఇవి సూచిస్తాయి.

దేవుని ప్రజలు చాలాసార్లు ఈ ప్రాముఖ్యమైన బోధను మరచిపోవుట చాలా సులభమే. మోషే దినములలోని ఇశ్రాయేలీయులు అనేక విధాలుగా నేటి క్రైస్తవులను పోలియున్నారు. మనము దేవుని నుండి కలుగు రక్షణ ఆశీర్వాదమును జీవమును ఆస్వాదిస్తాముగాని, ఈ ఆశీర్వాదములు మనకు ఎందుకు ఇవ్వబడినవో మరిచిపోతాము. మోషే నాయకత్వములో ఇశ్రాయేలుకు దేవుడిచ్చిన ప్రతి ఆశీర్వాదము మరియు నేడు ఆయన సంఘమునకు ఇచ్చుచున్న ప్రతి ఆశీర్వాదము ఒక ఉన్నత ఉద్దేశ్యము కొరకు ఇవ్వబడుతుంది. దేవుని ఆశీర్వాదములను లోకమంతా వ్యాపింపజేయుటకు మనము ఆశీర్వదించబడితిమి. అబ్రాహాము లోకములోని దేశములను దేవుని ఆశీర్వాదములోనికి నడిపించునట్లు దేవుడు అబ్రాహామును తన కొరకు పిలచుకున్నాడు. లోకములోని దేశములను దేవుని ఆశీర్వాదములోనికి నడిపించునట్లు దేవుడు మోషే దినములలోని ఇశ్రాయేలును తన కొరకు పిలచుకున్నాడు. మరియు లోకములోని దేశములను మనము దేవుని ఆశీర్వాదములోనికి నడిపించునట్లు దేవుడు నేటి సంఘమును తన కొరకు పిలచుకున్నాడు. అబ్రాహాము వృత్తాంతములను మొదటిగా పొందుకున్న ఇశ్రాయేలీయులకు ఈ విషయము ఎంతో ప్రాముఖ్యమైనదిగా ఉండెను. మరియు నేడు మనము క్రీస్తును అనుసరించుచుండగా ఇది మనకు కూడా ఎంతో ప్రాముఖ్యమైనదిగా ఉన్నది.

## ముగింపు

ఈ పాఠంలో అబ్రాహాము జీవిత అవలోకనమును మనము చూశాము. మరియు ఆదికాండములోని ఈ భాగము యొక్క నిర్మాణము, లేక రూపము మీద మనము దృష్టిపెట్టాము. మరియు ఈ సాహిత్య నిర్మాణ నేపథ్యములో అబ్రాహాము జీవితమును గూర్చి మోషే వ్రాసిన ముఖ్య అంశములను, లేక విషయములను మనము పరీక్షించాము.

ఈ పాఠ్యక్రమములో మనము ముందుకు కొనసాగుచుండగా, ఈ పాఠములోని అంశములను మరలా మరలా ప్రస్తావిద్దాము. అబ్రాహాము జీవిత వృత్తాంతములో ఐదు-దశల సౌష్టతను మనము చూశాము. మరియు అబ్రాహాము జీవితములోని నాలుగు ముఖ్య అంశములను కూడా మనము చూశాము.

అబ్రాహాముకు దేవుడు చూపిన దయ, అబ్రాహాము యొక్క స్వామిభక్తి, అబ్రాహాముకు దేవుడిచ్చిన ఆశీర్వాదములు, మరియు అబ్రాహాము ద్వారా దేవుడిచ్చిన ఆశీర్వాదములు. అబ్రాహాము జీవిత వృత్తాంతము చాలా కాలము క్రితం ఇశ్రాయేలు కొరకు మొదటిగా వ్రాయబడినప్పటి ఉద్దేశమును గూర్చి మాత్రమే ఈ అంశములు మనకు మెళకువలను ఇవ్వవుగాని, నేడు ఈ లేఖన భాగమును మన జీవితములకు అన్వయించుకొనుటలో కూడా ఇవి సహాయపడతాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.